
# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 04.01.2025 | 24 క్యారెట్లు 84,315.00 | కిలో వెండి 1,05,456.00 | 29 °C | సంపుటి:3 | సంచిక:73

www.vishalabharati.com

# 15 మంది ఎమ్మెల్యేల పనితీరు బాలేదు

- కొత్త ఎమ్మెల్యేలపైనా ప్రజా వ్యతిరేకత
- త్వరలో సీల్డ్ కవర్‌లో సర్వే రిపోర్టులు
- హనీమూన్ టైం అయిపోయింది..
- వర్గ విభేదాలు లేకుండా పనిచేయాలి
- కార్యకర్తలకు సమయం కేటాయించాల్సిందే
- స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోండి
- కొత్త ఏడాదిలో ఎమ్మెల్యేలకు సీఎం క్లాస్

" రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఏడాది పాలనలో ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం రేవంత్ సర్వే చేయించినట్లు తెలుస్తోంది. అయితే ఈ సర్వేలో పలువురు ఎమ్మెల్యేలపై ప్రజలు అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఏడాది పాలనలో ఎమ్మెల్యే పనితీరుపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారా? అందుకు తగినట్లే వారికి టార్గెట్ ఫిక్స్ చేశారా అంటే.. అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇప్పటివరకూ నేతలకు సుతిమెత్తగా చెప్పిన ముఖ్యమంత్రి.. కొందరు నేతలు మాత్రం తమ తీరు మార్చుకోవాలంటూ ఘాటుగానే వార్నింగ్ ఇచ్చారట.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

నిత్యం ప్రజలతో ఉండేలా చూసుకుని.. అటు ఓటర్లతో పాటు క్యాడర్‌ను కాపాడుకోవాలంటూ దిశానిర్దేశం చేశారు. ఏడాదిలో నేర్చుకున్న అంశాలు.. గుర్తించిన తప్పులను పునరావృతం కాకుండా చేసుకోవాలంటూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు.. తెలంగాణ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. కొందరు నేతలకు ఇచ్చిన హనీమూన్ పీరియడ్ అయిపోయిందని.. ఎవరైనా సరే.. ప్రజలతో మమేకమై వారి సమస్యలపై దృష్టి సారించకపోతే.. ఉపేక్షించబోనన్నారు సీఎం రేవంత్ హెచ్చరించినట్లు తెలుస్తోంది. బీఆర్‌ఎస్ సర్కారు

..మిగతా 2 లో



## రాష్ట్రంపై

# చలి పంజా..


- రోజురోజుకూ పెరుగుతున్న తీవ్రత
- భారీగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- రానున్న రోజుల్లో మరింత తగ్గే చాన్స్
- ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. గతేడాది కంటే ఈసారి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయని తెలిపింది. కాగా రెండు రోజుల నుంచి తెలంగాణలో ఉన్నట్లుండి చలి తీవ్రత పెరిగింది. రాబోయో రోజుల్లో దక్షిణాది జిల్లాల కంటే ఉత్తరాదిలో చలి తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తుండడంతో చలి మరింత పెరిగిందని ఆయన వివరించారు. తెలంగాణలో శీతాకాలం మొదలు సాధారణ

..మిగతా 2 లో

# మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీరు



- 20 టీఎంసీలు తరలించేలా ఏర్పాట్లు
- రూ.7,360 కోట్లతో గోదావరి ఫేజ్-2కు ఆమోదం
- ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశాలు

2 లో



## 180 కి.మీ. వేగంతో వందే భారత్ స్లీపర్ రైళ్లు

- ట్రయల్ రన్‌లోనే భారీ వేగం
- వచ్చే నెలలోనూ కొనసాగనున్న ట్రయల్స్
- కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

దేశంలో మొట్టమొదటిసారిగా వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలు ఎక్కించేందుకు రైల్వే శాఖ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే రైలు వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని

..మిగతా 2 లో

# రైతు భరోసాపై కొర్రీలు సరికాదు

- కాంగ్రెస్‌ది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వం
- గతంలో పదేళ్లు కేసీఆర్ కుటుంబం దోచుకుంది
- ఇప్పుడు మంత్రులు అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో కాంగ్రెస్‌ది ప్రజా ప్రభుత్వం కాదని.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వం అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మార్పు కోసం కాంగ్రెస్ రావాలని ఎన్నికల ముందు నాయకులు ప్రచారం చేశారని, కానీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రాష్ట్రంలో ఎలాంటి మార్పు కనిపించడం



..మిగతా 2 లో

# రైతు భరోసాకు ప్రమాణ పత్రం దేనికి...?

- రైతులను దొంగలుగా చిత్రీకరిస్తారా..?
- రైతు భరోసా ఎగ్గొట్టేందుకు సర్కారు కుట్ర
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఫైర్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం రైతులను దొంగల్లా చూస్తోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రజల సొమ్మును రైతన్నలు మాత్రమే తింటున్నారన్న దుష్ప్రచారం ఆపాలని సూచించారు. ఇచ్చిన హామీలు అమలు చేసే సత్తా లేకుంటే.. రైతన్నలను క్షమాపణ అడగాలని డిమాండ్ చేశారు. అసలు రైతన్నల నుంచి ప్రమాణపత్రాలు ఎందుకు అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా కోసం రైతులు బిచ్చమెత్తుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. శుక్రవారం

..మిగతా 2 లో



# తల్లిదండ్రులను పట్టించుకోకుంటే ఆస్తి హక్కు రద్దు

- వృద్ధుల సంరక్షణ బాధ్యత పిల్లలదే
- సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

జన్మనిచ్చిన తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి కుమారులు, కుమార్తెలదేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆ బాధ్యతను విస్మరించిన వారికి కన్నవారి ఆస్తిని పొందే హక్కులేదని తేల్చి చెప్పింది. వృద్ధాప్యంలో అమ్మానాన్నల బాగోగులన్నీ

..మిగతా 2 లో



## 'చైనా' వైరస్‌తో

# భయపడాల్సిన పనిలేదు

- మనదేశంలో కేసులేమీ రాలేదు
- శ్వాసకోస ఇన్ఫెక్షన్ల పట్ల జాగ్రత్త
- భారత హెల్త్ ఏజెన్సీ డీజీహెచ్‌ఎస్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

చైనాలో మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని, ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రుల ఎదుట క్యూ కట్టారంటూ వస్తున్న కథనాలు ప్రపంచాన్ని మరోసారి ఉలిక్కిపడేలా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత హెల్త్ ఏజెన్సీ డీజీహెచ్‌ఎస్ స్పందించింది. హ్యూమన్ మెటానిమోవైరస్ వ్యాప్తి పట్ల ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని డీజీహెచ్‌ఎస్

..మిగతా 3 లో



# రాజకీయాలు వదిలేస్తా..

బీసీలకు అన్యాయం చేసింది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలే

- ఎన్టీఆర్, కేసీఆర్‌లతోనే బీసీలకు న్యాయం
- నేను చెప్పింది తప్పైతే రాజీనామాకు రెడీ
- బీసీలకు 42 శాతం రిజ్వేషన్లు ఇవ్వాల్సిందే
- బీసీ మహాసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీసీ రిజర్వేషన్ల అంశంలో తాను రాజీనామా చేస్తానని, అవసరమైతే రాజకీయాలను వదిలేస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శుక్రవారం నాడు ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన బీసీ మహాసభలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీసీలకు రిజర్వేషన్ల అమలు విషయంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని కవిత పేర్కొన్నారు. రెండు జాతీయ పార్టీలు బీసీలకు తీరని అన్యాయం చేశాయని, నేను చెప్పినవి తప్పయితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని కవిత సవాల్ విసిరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రేవంత్

..మిగతా 3 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
04.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# రాష్ట్రంపై చలి పంజా..

తరువాయి భాగం

స్థాయి కంటే చలి తీవ్రత ఎక్కువే ఉందని ఆయన తెలిపారు. సాధారణ ఉష్ణోగ్రతలు చూసుకుంటే ఆదిలాబాద్‌లో 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీలకు పడిపోయాయని పేర్కొన్నారు. అలా దాదాపు అన్ని జిల్లాల్లో 2 నుంచి 4 డిగ్రీల వరకు నమోదు అవుతున్నాయని వివరించారు.

**రాబోయే రోజుల్లో మరింత తీవ్రత..**

రాబోయే రోజుల్లో తెలంగాణలోని ఉత్తరాది జిల్లాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో చలి తీవ్రత భారీగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ మూడు జిల్లాలో ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సమయంలో చలి తీవ్రత మరింత పెరుగనుందని చెప్పారు. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తున్నాయని, దాని ప్రభావంతోనే గత రెండు రోజులుగా చలి తీవ్రత పెరిగిందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు వివరించారు. ఈశాన్య గాలులతో పాటు రాష్ట్రంపై తూర్పు గాలుల ప్రభావం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ గాలుల కారణంగా ఉదయం వేళ దట్టమైన పొగ మంచు కురిసే అవకాశముంటుందని వివరించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రతో పాటు పొగ మంచు ఎక్కువగా కురుస్తోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పుడైతే ఈశాన్య గాలులు నాగపూర్ నుంచి దాటి కిందకి వస్తుంటాయో అప్పుటే వెస్ట్రన్ డిస్టబెన్స్ ప్రభావం రాష్ట్రంపై అధికంగా ఉంటుందని తెలిపారు. హైదరాబాద్‌లో సాధారణం కంటే 2 డిగ్రీలు తక్కువ నమోదు అవుతున్నాయని అన్నారు. రానున్న మూడు రోజులు కూడా ఇదే పరిస్థితి కనిపించనున్నట్లు వివరించారు.

**పలు జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు..**

రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిపోయింది. ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. అత్యంత కనిష్ఠంగా కుమురంభీం జిల్లా సిర్పూర్, గిన్నెదారిలో 6.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైంది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 6.9, ఆదిలాబాద్ జిల్లా బేలలో 7.1 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా ఆర్లీలో 7.2, వికారాబాద్ జిల్లా మోరీన్‌పేటలో 7.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సంగారెడ్డి జిల్లా ఆల్గోల్‌లో 7.6, న్యాల్‌కల్‌లో 7.7, కుమురంభీం జిల్లా తిర్యానీలో 7.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇక హైదరాబాద్‌లో అత్యంత కనిష్ఠంగా హెచ్‌సీయూ, బీహెచ్ఐఎల్ 8.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా రాజేంద్రనగర్‌లో 9.4, మౌలాలీలో 9.6, శివరామ్‌పల్లిలో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

## తల్లిదండ్రులను పట్టించుకోకుంటే ఆస్తి హక్కు రద్దు

తరువాయి భాగం



చూసుకుంటానని హామీనిచ్చి, వారి నుంచి ఆస్తి పొందిన కుమారుడు మాట తప్పడంతో ఓ కన్నతల్లి న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ కేసును విచారించిన జస్టిస్ సి.టి.రవికుమార్, జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం... ఆ కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దుచేసి ఆ ఆస్తిపై వృద్ధుల హక్కును పునరుద్ధరించింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన 'తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం' అండగా నిలుస్తుందని పేర్కొంది. ఈ చట్టం ప్రకారం ఏర్పాటైన ట్రైబ్యునళ్లు... కన్నవారిని పట్టించుకోని బిడ్డల విషయంలో సత్వర విచారణ జరుపుతాయని తెలిపింది. ఇలాంటి వివాదాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు బదిలీ చేసిన ఆస్తిపై యాజమాన్య హక్కులు తిరిగి బాధితులకే దక్కేలా ఆదేశించే అధికారం ఆ ట్రైబ్యునళ్లకు ఉంటుందని ధర్మాసనం స్పష్టంచేసింది. తద్వారా వయోధికులకు ఆర్థికపరమైన భరోసా లభిస్తుందని పేర్కొంది.

# 15 మంది ఎమ్మెల్యేల పనితీరు బాలేదు



తరువాయి భాగం

అవలంభించిన తీరుతో జనం విసిగిపోయి.. కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టినందున.. వారికి సేవ చేసేందుకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని గట్టిగానే క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏడాదిలో నేర్చుకున్న పాఠాలు.. దొర్లిన తప్పులను సవరించుకుని.. నాలుగేళ్ల కోసం పనిచేయాలంటూ నేతలకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి.
ఎమ్మెల్యేల పని తీరు, వారి ప్రోగ్రెస్ పై సర్వే రిపోర్టులు తన వద్ద ఉన్నాయని చెప్పారట. తన ప్రోగ్రెస్ రిపోర్ట్ కూడా తెప్పించుకున్నానని సీఎం చెప్పటంతో.. ఎమ్మెల్యేలంతా ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారట. కొత్త ఏడాదిలో ప్రజలకు చేరువ కావాలన్న విషయాన్ని బలంగా చెప్పటం సహా ప్రభుత్వంపై ఉన్న సానుకూలతను.. నేతలు అనుకూలంగా మార్చుకోవాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. తొలిసారి గెలవటం గొప్పేం కాదని.. రెండోసారి గెలుపే నిజమైన విజయమన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యలతో ఎమ్మెల్యేలు ఆలోచనలో పడ్డారట. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలంటూ ముఖ్యమంత్రి ఇచ్చిన డైరెక్షన్.. ఫాలో కాకుంటే వచ్చే ఎదురయ్యే సమస్యలపైనా నేతల్లో చర్చ సాగుతోందట.
తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్ సర్కారు.. పదేళ్ల పాటు ఇష్టారాజ్యంగా పరిపాలించిందని ఆరోపించిన సీఎం రేవంత్‌రెడ్డి.. అదే తప్పును కాంగ్రెస్ పార్టీ నేతలూ చేస్తామంటే ఉపేక్షించబోనంటూ క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు.. ఓటర్లు అధికారం ఇచ్చారని.. అందుకు తగిన విధంగా పనిచేసి వారి రుణం తీర్చుకోవాలని సీఎం గట్టిగానే చెప్పారట. మనం అడిగినట్లే వాకు అధికారం ఇచ్చారు కాబట్టి.. వారికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని.. అందుకు ఎవరూ అతీతులు కాదంటూ సీఎం.. చెప్పకనే చెప్పేశారట.
అందరూ కష్టపడి పనిచేసి ఓటర్లు కోరుకున్న పాలన అందించాలి తప్ప.. వేరే విధంగా ఆలోచిస్తే మాత్రం వేటు తప్పదనే హెచ్చరికలు కూడా చేశారు. దీంతో కొందరు నేతలు ఉలిక్కిపడ్డారనే వార్తలూ వినిపిస్తున్నాయి. చిన్న చిన్న సమస్యలను అధిగమించేందుకు కృషి చేయాలని.. అలా కాకుండా వాటిని భూతద్దంతో చూపిస్తే మాత్రం వేటు తప్పదని ఘాటుగానే ఎమ్మెల్యేలకు చెప్పినట్లు సమాచారం. సర్కారు చేసే పనులపై బీఆర్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలంటూ ఎమ్మెల్యేలకు గట్టిగానే సీఎం చెప్పినట్లు టాక్ నడుస్తోంది.
ప్రజాప్రతినిధులుగా మనం చేసే పనులన్నీ ప్రజలకు రిజిస్టర్ అవుతుంటాయని కాబట్టి.. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని సీఎం రేవంత్ హెచ్చరికలు జారీ చేశారట. ఈ విషయాన్ని నేతలు ఈజీగా తీసుకోవద్దని.. అలా చేసిన వారిని తప్పించేందుకు కూడా ఆలోచించబోమని సీఎం ఘాటుగా వ్యాఖ్యానించినట్లు పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తున్న సమయంలో___ క్యాడర్‌ను కలుపుకుని ముందుకు వెళ్లాలని.. ఎమ్మెల్యేలకు సీఎం గట్టిగా చెప్పినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. లోకల్ బాడీ ఎన్నికలకు.. పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని.. క్యాడర్ సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని.. వారికి సహరించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారట. ప్రతి ఒక్కరూ పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని.. ఇకపై పార్టీ నాయకులకు ఎక్కువ సమయం కేటాయిస్తానని సీఎం చెప్పినట్లు తెలుస్తోంది.
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరారని___ అందుకు అనుగుణంగా ప్లాన్ చేసుకోవాలంటూ నేతలకు సీఎం ఘాటుగానే చెప్పేరట. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందనే సమాచారం తన వద్ద ఉందని చెప్పటంతో.. ఎమ్మెల్యేలు.. మరింత జాగ్రత్త పడే అవకాశం ఉందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. త్వరలో ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో సీఎం రేవంత్ సర్వే రిపోర్టులు పంపించనున్నారట. దీంతో సర్వే నివేదికల్లో ఏముందన్న టెన్షన్ ఎమ్మెల్యేల్లో నెలకొంది.



# రైతు భరోసాకు ప్రమాణ పత్రం దేనికి...?

తరువాయి భాగం

నాడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రైతులను యాచించే వారిగా చిత్రీకరించే ఆలోచన... దొంగలుగా చిత్రీకరించే ఆలోచన మానుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతులకు సంక్రాంతి లోపే రైతుబంధు పడేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వద్దామని పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు. రేపటి కేబినెట్ సమావేశంలో రైతుకు భరోసా విషయంలో ప్రభుత్వం పిచ్చి నిర్ణయం తీసుకోవద్దన్నారు.

**డిక్లరేషన్‌ఎందుకు..?**

రైతుల నుంచి ప్రభుత్వం డిక్లరేషన్ కోరడాన్ని కేటీఆర్ తప్పుబట్టారు. డిక్లరేషన్ ఇవ్వాల్సింది రైతులు కాదని... ప్రభుత్వమే రైతులకు ప్రమాణ పత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు ప్రమాణ పత్రం ఇవ్వాలనేది దిక్కుమాలిన పద్ధతి అన్నారు. డిక్లరేషన్ ద్వారా రైతులను దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. మొన్నటి వరకు కులగణన అంటూ డ్రామాలాడిన ప్రభుత్వం ఇప్పుడు డిక్లరేషన్ అంటున్నారని విమర్శించారు. రైతు బంధు పథకాన్ని ప్రభుత్వం బొంద పెట్టిందన్నారు. రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ ఇప్పట్లో నివేదిక ఇస్తుందని తాము భావించడం లేదన్నారు. ఈ ఏడాది పాటు కేబినెట్ సబ్ కమిటీ ఏం చేసిందని ప్రశ్నించారు.

**దమ్ముంటే నిరూపించండి..**

తమ హయాంలో ఇచ్చిన రైతుబంధు పక్కదారి పట్టిందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని, ఇలాంటి నిరాధార ఆరోపణలు సరికాదన్నారు. 70 లక్షల మంది రైతులకు ఒక్క రూపాయి అవినీతి లేకుండా పలుమార్లు రైతుబంధు ఇచ్చామన్నారు. రైతుబంధులో రూ.22 వేల కోట్లు పక్కదారి పట్టాయని ఆరోపణలు చేస్తున్నారని, కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే నిరూపించాలని సవాల్ చేశారు. లెక్కలు బయటపెట్టాలన్నారు. ప్రతి ఊరికి రైతుబంధు వెళ్లిందని, అవినీతి జరిగితే ఏ ఊరికి ఆ ఊరిలో లెక్కలు తీద్దామన్నారు. రైతు బంధు ఏ ఊర్లో ఎంత వృథా అయిందో... గ్రామపంచాయతీల వారిగా లెక్క తీయాలని కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు. రైతుబంధు డబ్బులు వేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని ధ్వజమెత్తారు. రైతుబంధుపై ఈ ప్రభుత్వాన్ని రైతులు నిలదీయాలని సూచించారు. రైతు భరోసాకు ప్రభుత్వం ఇదివరకే దరఖాస్తులు తీసుకుందని, ఇప్పుడు మరోసారి దరఖాస్తులు అడగడం ఏమిటని ప్రశ్నించారు. మీ ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతులందరికీ రైతు భరోసా ఇవ్వకుంటే ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదన్నారు. రైతును రాజుగా చేయాలన్నది తమ ఆలోచన అయితే... బిచ్చగాడిగా చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన విమర్శించారు.



# మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీరు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

హైదరాబాద్ మహానగరంలో తాగునీటి అవసరాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. 2050 నాటికి పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. జలమండలి బోర్డు ఛైర్మన్ హోదాలో తొలిసారిగా జలమండలి అధికారులతో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శులు దానకిషోర్, రాహుల్ బొజ్జా, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సహా సంబంధిత ఉన్నతాధికారులు హాజరయ్యారు.
ప్రస్తుతం నగరంలో జరుగుతున్న తాగునీటి సరఫరా, డిమాండ్, జలమండలి ఆర్థిక పరిస్థితిని సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా 9 వేల 800 కిలో మీటర్ల నెట్‌వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు సీఎంకు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి నీటి సరఫరా జరుగుతోందని, ప్రస్తుతం గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌కు తీసుకొచ్చే ప్రాజెక్టు రూపకల్పన జరిగినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారు. అయితే ఆ ప్రాజెక్టు కోసం మల్లన్నసాగర్ లేక కొండపోచమ్మ సాగర్‌ను నీటి వనరుగా ఎంచుకునే అంశంపై సీఎంతో అధికారులు చర్చించారు.
కన్సల్టెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన నివేదికలు, నీటి లభ్యత, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే తాగునీటి సరఫరా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. అలాగే గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు నగర అవసరాల దృష్ట్యా 20 టీఎంసీలు సరఫరా చేసుకునేలా చేసిన మార్పులకు ఆమోదం తెలిపారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. నగరంలోని మంజీర పాత పైపులైన్లకు ప్రత్యామ్నాయంగా అధునాతన లైన్లు నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని సీఎం రేవంత్ ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా డీపీఆర్‌లు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి జలమండలి ఉన్నతాధికారులను సూచించారు.

# 180 కి.మీ. వేగంతో వందే భారత్ స్లీపర్ రైళ్లు

తరువాయి భాగం

అందుకున్నట్లు తెలిసింది. ఈమేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ వీడియోను షేర్ చేశారు. అందులో వందే భారత్ స్లీపర్ రైలు 180 కి.మీ. వేగంతో రయ్‌రయ్‌మంటూ దూసుకెళ్లింది. అంత వేగంలోనూ రైల్లో సీటు వద్ద ఉన్న ట్రేపై పెట్టిన గ్లాసులో చుక్క నీరు కూడా కింద పడకపోవడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సూచనల మేరకు రాజస్థాన్‌లోని కోటా రైల్వే డివిజన్‌లో ఈ పరీక్షలు నిర్వహించారు. తొలుత జనవరి 1న రైలును 130 కి.మీ. వేగంతో నడిపారు. ఆ తర్వాత వేగాన్ని 140, 150, 160కి పెంచారు. తాజాగా గురువారం ఈ వేగాన్ని గంటకు 180 కిలోమీటర్లకు పెంచారు. రాజస్థాన్‌లోని కోటా నుంచి లబాన్ స్టేషన్ల మధ్య 180కి.మీ. వేగంతో దూసుకెళ్లింది. ఆ సమయంలో సాధారణ ప్రయాణికులను సమం చేసేంత బరువును రైల్లో ఉంచారు. విభిన్నమైన ట్రాక్ పరిస్థితుల్లో దీన్ని పరీక్షించారు. వచ్చే నెలలోనూ ఈ ట్రయల్స్ కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

# రైతు భరోసాపై కొర్రీలు సరికాదు

తరువాయి భాగం

లేదని విమర్శించారు. గతంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే దోచుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ మంత్రులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇది చేతకాని దద్దమ్మ ప్రభుత్వం అని అన్నారు. మాటలు, కోతల ప్రభుత్వం అని ప్రజలు భావిస్తున్నారన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, రుణమాఫీ అరకొరగా చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వం దగ్గర అన్ని వివరాలు ఉన్నా, రైతు భరోసా కోసం దరఖాస్తులు పెట్టుకోవాలని చెబుతున్నారంటే ప్రజలను మభ్యపెట్టేందుకేనని అన్నారు. రుణమాఫీ లాగే రైతుభరోసాకు కోతలు పెడతారన్నారు. రాష్ట్రంలో ఫసల్‌బీమా అడ్రస్ లేదని, గతంలో కేసీఆర్ పదేళ్లపాటు ఇలాగే ఫసల్ బీమా లేకుండా రైతులను అప్పుల ఊబిలోకి నెట్టారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఇదే తరహాలో వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు



మూడు పంటలు పూర్తయినా రైతు భరోసా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో పది రకాల పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి కేవలం వరి పంటకే బోనస్ ఇచ్చారన్నారు. అది కూడా అరకొరగా సన్నబియ్యానికే అని సన్నాయి నొక్కులు నొక్కారని కిషన్‌రెడ్డి విమర్శించారు. అధికారంలోకి రాక ముందు ఓడమల్లన్న.. అధికారంలోకి వచ్చాక బోడి మల్లన్న అన్న చందంగా కాంగ్రెస్ నాయకుల తీరు ఉందన్నారు. రాష్ట్రంలో పండించే ధాన్యం అంతా కేంద్రం మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని ఆరోపించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
04.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






## 22 లీటర్ల నాటు సారా స్వాధీనం

**ఆమనగల్లువిశాలభారతి :**

కడ్తాల్ మండలంలో శుక్రవారం నిర్వహించిన ఎక్సైజ్ దాడులలో 22 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని 8 కేసులు నమోదు చేసినట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్య చౌహన్ చెప్పారు. ఈ సందర్భంగా మండలంలోని పల్లె చెలక తండా, వాసుదేవ్ పూర్, కొర్షకుంట తండా లలో దాడులు నిర్వహించి పది కిలోల పటిక, 40 కిలోల బెల్లం స్వాధీనం చేసుకొని 550 లీటర్ల బెల్లం పాకం ధ్వంసం చేసినట్లు ఆయన వివరించారు. దాడులలో ఎస్సైలు కృష్ణ ప్రసాద్, స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.



## సావిత్రి బాయి పూలే నేటి మహిళలకు ఆదర్శనీయం

**కురవి, విశాలభారతి:**

ఆడవాళ్ల చదువు తోటే సమాజం లో ప్రగతి శీల మార్పు, సంపద చేకూరుతుందని, నమ్మి ఆచరణలో చూపిన సావిత్రి బాయి పూలే జీవితం నేటి మహిళలకు ఆదర్శనీయం కావాలని డిల్ పిఒపి కనకదుర్గ అన్నారు. తాళ్లసంకీస గ్రామం లో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు ఆధ్వర్యంలో సామజిక వైతాలికురాలు సావిత్రిబాయి పూలే 134వ జయంతి సందర్బంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలనచేసి అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కనకదుర్గ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అగ్రస్థానంలో ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి పదములో నడుస్తుందని అన్నారు. డి ల్ పి ఒ,,సిరోలు మండల వైద్యులు, మాజీ సర్పంచి వార్డు సభ్యరాలు గ్రామపంచాయతీ మహిళా సిబ్బంది, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇందిరమ్మ కమిటీ మహిళా సభ్యులు, ఆశ వర్కర్స్,అంగన్వాడీ టీచర్స్, ఆయాలు ఏఎన్ఎమ్స్, మహిళా కానిస్టేబుల్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రతాపని బిక్షమయ్య డాక్టర్ సంధ్యారాణి డాక్టర్ విరాజిత, రాజేందర్,విజయలక్ష్మి, సంధ్య,ఠాగూర్,ఇనుగుర్తి దేవయ్య నరేందర్, వనజ,సూరమ్మ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలు వదిలేస్తా..



**తరువాయి భాగం**

సర్కార్‌ను డిమాండ్ చేశారు. మండల్ కమిషన్ రిపోర్టును ఇప్పుడు బీరువాలో పెట్టారంటూ విమర్శించారు. మండల్ కమిషన్‌ను ఎందుకు పక్కన పెట్టారో చెప్పాలంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో బీసీలకు ఎప్పుడూ కూడా అన్యాయమే జరిగిందని మండిపడ్డారు. ''దొంగ లెక్కలు, కాకి లెక్కలు కాకుండా బీసీల వాస్తవ లెక్కలు బయటకు తీయాలి. కులం ఆధారంగా రాజ్యాంగం కొన్ని రక్షణలు కల్పించింది. బీసీల కోసం పనిచేసిన వీపీ సింగ్ ప్రభుత్వాన్ని బీజేపీ కూల్చేసింది. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ హయాంలో కూడా బీసీ సామాజిక వర్గానికి అన్యాయం చేశారు. రాజీవ్ గాంధీ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తే దేశం విచ్ఛిన్నమవుతుందని అన్నారు. 2011 కులగణన చేసిన నివేదికను అప్పటి యూపీఏ ప్రభుత్వం బయటపెట్టలేదు. ఆ తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం కూడా ఈ రిపోర్టును బయటపెట్టలేదు. తాము కులగణన చేయమని ఇప్పటికే బీజేపీ స్పష్టం చేసింది. రెండు జాతీయ పార్టీలు కూడా బీసీలకు అన్యాయం చేశాయి. ప్రాంతీయ పార్టీలు మాత్రమే బీసీలకు అండగా ఉన్నాయి. వారికి న్యాయం చేశారు. కేసీఆర్, ఎన్టీఆర్ వంటి ప్రాంతీయ పార్టీల నాయకులే బీసీల వైపు నిలబడి న్యాయం చేశారని'' కవిత అన్నారు. అలాగే మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు.



## నాగిళ్ళ శంకర్ కు ప్రశంసా పత్రం

- గర్వించదగ్గ విషయం
- అరోరా లా కాలేజీ ప్రిన్సిపల్ నక్క యాదగిరి

**విశాలభారతి,నల్గొండ:**

సావిత్రి బాయి 149 జయంతి సందర్భంగా అరోరా లా కాలేజీలో వ్యాస రచన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ"దేవత"కండ్ల గంతలు కట్టి న్యాయం కోరుతున్నా అన్యాయపు సమాజాన్ని ఏమనాలంటూ నాగిళ్ళ శంకర్ వ్యాసం రాశారు. దీంతో అరోరా లా కాలేజీ ప్రిన్సిపల్ నక్క యాదగిరి, సీనియర్ న్యాయవాది అధ్యాపకుడు కొండ యాదగిరి గౌడ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. నాగిళ్ళ శంకర్ సామాజిక కార్యకర్తగా అనేక అంశాలపై ఐదారి కలం ద్వారా రచనలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సామాజిక కార్యకర్త చండూరు మండల అడ్వైజర్ నారపాక అంజి , ఆధ్యాపకులు శ్రీనివాస్ సార్ ధనలక్ష్మి వెంకట్ కాలేజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. సన్మానంపై రచయిత ఐదారి శంకర్ మాట్లాడుతూ ఈ సమాజంలో మార్పు కోసం ఓ సహజమైన రచనను గొప్పగా చూడడం అనుకోకుండా ఈ న్యాయ దేవత కండ్లకు గందలు తీయడం సమాజ మార్పులో భాగం అన్నారు.



## విద్యార్థుల ఇంటికి ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు

**ఆకునూరులో పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ**

**సైదాపూర్ విశాల భారతి**

మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాల కోసం పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి ఉపాధ్యాయులు బైరి సుధాకర్ హన్మండ్ల భాస్కర్ లు శుక్రవారం పాఠశాల సమయం తర్వాత సాయంత్రం మొదలుకొని రాత్రి వరకు శివరాంపల్లి ఆకునూర్ వెంకటేశ్వర పల్లె గ్రామాలలోని పదవ తరగతి విద్యార్థుల ఇంటింటా తిరిగి తల్లిదండ్రులతో తమ పిల్లలు ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి మాట్లాడుతూ పాఠశాలలో బాటు ఇంటి వద్ద కూడా పిల్లలు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. డిసెంబర్ మాసం నుండి ప్రతిరోజు ఉదయం 5:30 గంటలకు వేకప్ కాల్స్ ద్వారా విద్యార్థులను చదివేలా చేస్తున్నామని అన్నారు. ఉదయంతో పాటు జనవరి మాసం నుండి సాయంత్రం ఏడు గంటల నుంచి 10 గంటల వరకు చదువుతున్నారని తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకొనుటకు అనువైన వాతావరణాన్ని ఇంట్లో కల్పించాలని అన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా చదవాలని అన్నారు. తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం అభినందనీయమని తల్లిదండ్రులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి ఉపాధ్యాయులు బైరి సుధాకర్ హన్మండ్ల భాస్కర్ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జెల్లా రమేష్ గౌడ్..

**హైదరాబాద్-విశాల భారతి:**



## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**ఆమనగల్లు, విశాలభారతి :**

చదువుల తల్లి సావిత్రిబాయి జయంతి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల్ మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమాలలో వివిధ పార్టీలు, ఫౌండేషన్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జనవరి 6న విచారణకు రండి

- కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు
- 8న అర్వింద్ కుమార్, 10న బీఎల్ ఎన్‌రెడ్డిపై విచారణ
- ఫార్ములా ఈ-రేస్ స్కామ్‌లో ముందడుగు
- ఒప్పందాల్లో పలు ఉల్లంఘనలు గుర్తింపు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఫార్ములా ఈరేస్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో ఈ నెల 6న ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అంటే వచ్చే సోమవారం కేటీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ మున్సిపల్ శాఖ, ఫార్ములా ఈఆపరేషన్స్ లిమిటెడ్ మధ్య జరిగిన ఒప్పందం, అందులో చోటు చేసుకున్న ఉల్లంఘనలపై అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలోనే కేసు ఫిర్యాదుదారు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ నుంచి పలు విడతలుగా సమాచారం సేకరించింది. ఇటీవల దాన కిశోర్ ను ఏడు గంటల పాటు విచారించిన ఏసీబీ పలు వివరాలను తీసుకుంది. దాన కిశోర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలోనే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. ప్రాథమిక దర్యాప్తు క్రమంలో ఎంఏయూడీ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా, ఒప్పందంలో చోటు చేసుకున్న పలు కీలక ఉల్లంఘనలు ఉన్నట్టు ఏసీబీ భావిస్తోంది. వీటి ఆధారంగా నిందితులను విచారించే అవకాశం కనిపిస్తోంది. కేటీఆర్ విచారణ అనంతరం బీఎల్ఎన్ రెడ్డి, అర్వింద్ కుమార్‌లను కూడా విచారణకు పిలవనున్నట్లు తెలుస్తోంది.

**ఒప్పందంలో ఉల్లంఘనలు గుర్తింపు..**

ఈకార్ రేసుకు సంబంధించి ఎఫ్ఈవోతో చేసుకున్న ఒప్పందంలో చోటుచేసుకున్న పలు కీలక ఉల్లంఘనలను ఏసీబీ ఇప్పటికే గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తు క్రమంలో ఎంఏయూడీ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా కీలక విషయాలు వెల్లడైనట్లు తెలుస్తోంది. వీటి కేంద్రంగా నిందితులను విచారించే అవకాశం కనిపిస్తోంది. ఫార్ములాఈ రేస్‌ను నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వానికి, లండన్ ఎఫ్ఈవోల మధ్య 2022 జనవరిలోనే ఒప్పందం కుదిరిందని, సంబంధిత దస్త్రం ఎంఏయూడీలో ఇప్పుడు అందుబాటులో లేదని గుర్తించినట్లు సమాచారం. అదే ఏడాది జులై 11న జారీ చేసిన జీవోలో మాత్రం లెటర్ ఆఫ్ ఇంటెంట్ గురించిన ప్రస్తావన ఉన్నట్లు వెల్లడైంది. రేసు నిర్వహణకు సంబంధించిన అధికారిక ఒప్పందంపై సంతకం చేయడానికి ముందే... ఆ జీవో ఆధారంగా మున్సిపల్ శాఖ అప్పటి మంత్రి కేటీఆర్ అధ్యక్షతన నాటి ప్రభుత్వం మేనేజింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తేలింది. 2022 అక్టోబరు 25న హైదరాబాద్‌లో 9, 10, 11, 12 సీజన్‌లలో ఫార్ములాఈ రేస్‌లను నిర్వహించేందుకు ఎంఏయూడీ, ఎఫ్ఈవో, ఏస్ నెక్స్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య త్రైపాక్షిక (మొదటి) ఒప్పందం కుదిరింది. దీన్ని కుదుర్చుకునేటప్పుడు, సీజన్9 కోసం నిధులను ఖర్చు చేయడానికి అర్వింద్‌కుమార్... ప్రభుత్వంలోని కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం తీసుకోలేదని, ప్రభుత్వమూ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని గుర్తించినట్లు సమాచారం.



## 'చైనా' వైరస్‌తో భయపడాల్సిన పనిలేదు

**తరువాయి భాగం**

ఉన్నతాధికారి డాక్టర్ అతుల్ గోయల్ విజ్ఞప్తి చేశారు. శ్వాసకోశ సంబంధిత ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుకొనేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పుడున్న పరిస్థితుల గురించి మాత్రం భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. "చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ విజృంభిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వైరస్ సాధారణ జలుబుకు కారణమయ్యే ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుంది. వృద్ధులు, పిల్లల్లో ఇది ఫ్లూ వంటి లక్షణాలను చూపిస్తుంది. మన దేశంలో శ్వాసకోశ సంబంధిత వైరస్‌ల వ్యాప్తికి సంబంధించిన డేటాను విశ్లేషించాం. డిసెంబర్ వరకు ఉన్న డేటాలో గణనీయమైన మార్పులేమీ లేవు. మా సంస్థల నుంచి కూడా పెద్ద సంఖ్యలో నమోదైన కేసులేవీ రాలేదు. శీతాకాలంలో శ్వాసకోశ వైరస్ ఇన్ఫెక్షన్లు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి. ఇందుకోసం సాధారణంగా ఆస్పత్రులు ఇతర సామగ్రి, పడకలను సిద్ధంగా ఉంచుకోవాలి. ముఖ్యంగా ప్రజలకు చెప్పేదేంటంటే అన్ని శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నియంత్రణకు సాధారణ జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఎవరికైనా దగ్గు, జలుబు ఉంటే అలాంటి వ్యక్తులు ఎక్కువ మందితో కలవడం మంచిది కాదు. తద్వారా ఇన్ఫెక్షన్ వ్యాప్తికి అవకాశం ఉండదు. మామూలుగా దగ్గు, తుమ్ము వచ్చినప్పుడు రుమాలు లేదా టవల్‌ను అడ్డుగా పెట్టుకోండి. జలుబు, జ్వరం ఉంటే అవసరమైన మందులు తీసుకోండి. ఇప్పుడున్న పరిస్థితి గురించి మాత్రం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని ఆయన అన్నారు.



## ఆర్డీఆర్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్యాపేట, విశాలభారతి**

మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన నాయకులు పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి తో కలిసి హైద్రాబాద్ లో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో నాయకులు గవ్వా వెంకట్ రెడ్డి, మాలి మధుసూదన్ రెడ్డి, రాయల సైదులు తదితరులు ఉన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
04.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## భూములపై సంయుక్త విచారణ



**సైదాపూర్ విశాల భారతి**

గౌరవెల్లి రిజర్వాయర్ కాల్వ కింద పోయే భూములపై రెవెన్యూ,అటవీ శాఖ అధికారులు శుక్రవారం సంయుక్త విచారణ చేపట్టారు. సైదాపూర్ మండలంలోని రాయికల్ గ్రామంలోని సర్వేనెంబర్ 237 ప్రభుత్వ భూమి నుంచి గౌరవెల్లి రిజర్వాయర్ కాలువ కింద పోయే భూములపై హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లలిత సంయుక్త విచారణ చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ దూలం మంజుల,ఆర్ఐ ప్రదీప్,డిఐ రాములు, రెవెన్యూ,ఫారెస్ట్ సిబ్బంది ఉన్నారు.



# సంస్థ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం

- **బీటీపి ఎస్, చీప్ ఇంజనీర్ బిచ్చన్న**

**మణుగూరు, విశాలభారతి:**

గత మూడు రోజులుగా హైద్రాబాద్ విద్యుత్ సౌధా లో జరిగిన టి జీ జెన్ కో ఇంటర్ ప్రాజెక్టు వాలీబాల్ టోర్నమెంట్ తో స్థానిక భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ క్రీడా ఉద్యోగులు ఉత్తమ ప్రదర్శనను కనుబరచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను బీ టీ పి ఎస్ చీప్ ఇంజనీర్ బిచ్చన్న క్రీడాకారులను అభినందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీ ఈ మాట్లాడుతూ, టీ జీ జన్కో ఉత్పత్తిలో అగ్రగామిగా నిలుచుటకు ప్రతి కార్మికుడు క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని తెలిపారు. సంస్థ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. క్రీడాకారులను, కళాకారులను ప్రోత్సహిస్తుందని, వారికి కావలసిన అన్ని సదుపాయాలను అన్ని హంగుళ్ళ తో నిర్మాణం చేపడుతుందని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో కూడా పాల్గొని సంస్థకు మంచి పేరును తేవాలని ఈ నూతన సంవత్సరంలో మరెన్నో బహుమతులను గెలవాలని తెలిపారు. కార్యక్రమంలో డీ ఈలు నాయన, జి.ఆనందప్రసాద్ సత్యనారాయణ , క్రీడా కార్యదర్శి కల్తీ నరసింహా రావు, జట్టు మేనేజర్ ఉదయ్ కిరణ్ , తిరుపతయ్య, మధు,రంగారావు, ప్రశాంత్, నరసింహా . జి.సతీష్, జి.సంపత్, ప్రవీణ్ కుమార్ , ప్రసాద్ కుమార్ , గోపి, అశోక్, సత్య నారాయణ,అనీల్,వెంకట్ , భరత్, రాము, కోశాధికారి సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కెవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**నర్సింహులపేట, విశాల భారతి:**

మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 134 జయంతి వేడుకల సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల యాకూబ్ మాట్లాడుతూ సావిత్రిబాయి భారతదేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయులు చదువుల తల్లి సంఘసంస్కర్త రచయిత్రి అణగారిన వర్గాల మాతృమూర్తి శ్రీమతి సావిత్రిబాయి పూలే. విద్య ద్వారానే శ్రీజాతికి విముక్తి సాధ్యమని బలంగా నమ్మి దేశంలో మొదటి బాలికల పాఠశాల ప్రారంభించింది. పితృ సౌమ్యానికి వ్యతిరేకంగా పోరాడి కుల వ్యవస్థకు పునాదులను బలోపేతం చేసి మహిళల సకల హక్కు కోసం పోరాడటం సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల యాకూబ్ తో పాటు, సురేష్, అనిల్, స్థానిక అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శం

- **పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి**

**సూర్యాపేట, విశాల భారతి**

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే నేటి విద్యార్థినిలకు, మహిళలకు ఆదర్శమని, ఆమె స్ఫూర్తితో ముందుకెళ్లాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ.. భారతీయ సమాజంలో మహిళలు చదువుకోవడం, మహిళలు ఉద్యోగం చేయడం, ఆస్తిలో హక్కు కలిగి ఉండటం నిషేధం ఉన్న రోజుల్లో బాలికల చదువు కోసం అనేక అవమానాలు, బెదిరింపులు ఎదుర్కొంటూనే బాలికల వసతి గృహాలు ఏర్పాటు చేసి చదువులు నేర్పిన భారతీయ మొదటి చదువుల తల్లి మహిళా విద్యావేత్త సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. అంతే కాదు వితంతువులను, మోసపోయిన మహిళలను చేరదీసి ఆశ్రయమిచ్చి ఆదుకునేందుకు తన చివరి శ్వాస విడిచే వరకు ప్రయత్నించారని, సావిత్రిబాయి పూలే ఆమె తన 9వ యేట 12 యేండ్ల జ్యోతిరావు పూలేను 1840లో వివాహమాడిందని, నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు అని, జ్యోతీరావు పూలె ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైందని గుర్తు చేశారు. అహ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది, 1848 లో భర్త జ్యోతిరావుతో కలిసి క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించిందని, ఈ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదని తెలిపారు. దీంతో ఆమెపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారని, పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేసేవారని చెప్పారు. అన్ని అవమానాలు సహించి స్త్రీలకు ఈ ప్రపంచంలో ఉన్న స్థానాన్ని కల్పించిందని, ఆమెను స్మరించుకోవడం మనకు గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నవ్య, శృతి,మహేశ్వరి,సంధ్య,పావని, శైలజ, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**చౌటుప్పల్, విశాలభారతి:**



మండల వనరుల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా పిఆర్టియు టీఎస్ క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్ని అభివృద్ధి చేయడానికి ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని తెలియజేశారు. అదే విధంగా పాఠశాలలో కనీస వసతులు ప్రభుత్వము కల్పిస్తున్నందున ఉపాధ్యాయులు వాటిని సద్వినియోగం చేసుకుంటూ మన పాఠశాలకు వచ్చేటటువంటి బడుగు బలహీన వర్గాల విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి శాశక్తుల ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేశారు. మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శ్రీ కోమటిరెడ్డి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ సంఘం ఎల్లప్పుడూ ఉపాధ్యాయ యొక్క సమస్యలు సాధించడానికి ముందుంటుందని రాష్ట్రంలో ఉపాధ్యాయుల అభ్యున్నతికి పాటుపడేది ఎల్లప్పుడూ ముందుండి రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తున్నటువంటి ఏకైక సంఘం పిఆర్టియు టీఎస్ అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి మాధవ రెడ్డి ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గడ్డంభాస్కర్ వర్త్యబిక్కు మేడి యాదయ్య గౌరవ అధ్యక్షులు శ్రీపతి నర్సయ్య , భాస్కర్ రెడ్డి, విజయమ్మ, నరేష్ రెడ్డి ,లింగయ్య, లక్ష్మణ్ నాయక ,తేజ ,ఉస్మాన్, విశ్వనాథం, సరిత ,వెంకటేశ్వరరావు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలి

- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, విశాల భారతి**

ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు ప్రభుత్వ భద్రత మాసరోత్సవం 2025 గోడపత్రికను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు నెల రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రత మాసవోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ప్రధాన ఉద్దేశం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించటం, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచడం, పాఠశాలలు కళాశాలలో దీనిపై పిల్లలకు పలు పోటీలు నిర్వహించాలని కలెక్టర్ రవాణా అధికారులకు సూచించారు. అలాగే ముఖ్య కూడలిలో రోడ్డు ప్రమాద నివారణ పై ప్రదర్శనలు నిర్వహించడం, సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాల వరకు ప్రచార యాత్రలు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా మారాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి, ఎంబీఏ జయప్రకాశ్ రెడ్డి, ఈ ఆదిత్య, డి బి ఐ ఆంజనేయులు, సహాయ వాహన అధికారులు పాల్గొన్నారు.



# సమస్యలతో వచ్చే ప్రజలను ఆదుకోవాలి

- **ప్రజల మన్ననలు పొందాలి.**
- **ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి.**
- **జిల్లాలో గ్రూప్ 4 ద్వారా రెవిన్యూ శాఖ లో 47 మందికి ఉద్యోగాలు.**
- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, విశాలభారతి**

సమస్య లతో వచ్చే ప్రజలకి సహాయం చేస్తూ వారిని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఇటీవల టి జి పి ఎస్ సి ద్వారా ఉద్యోగం పొందిన 47 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి రెవిన్యూ శాఖ లో పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించునందుకు అభినందనలు తెలిపారు.రెవిన్యూ కార్యాలయాలకి వచ్చే ప్రజలతో మంచిగా ప్రవర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తికి చేరే విధంగా కృషి చేయాలని, కార్యాలయానికి సమయపాలన పాటించాలని, ఎలాంటి అత్యాశకి పోకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,సూపరిటీడెంట్ పద్మారావు,సిబ్బంది,అభ్యర్థులు పాల్గొన్నారు.



# సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనగా నూతన సంవత్సర వేడుకలు

**సూర్యాపేట, విశాలభారతి**

నూతన సంవత్సరం సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు శుక్రవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచి జిల్లా పోలీసులకు, పోలీసు సిబ్బంది కుటుంబాలకు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రత పరిరక్షణలో జిల్లా పోలీసు బాగా పనిచేస్తున్నారని, ప్రతి సంవత్సరం పురోగతి చెందుతూ ప్రజలకు ఉత్తమైన సేవలు అందించాలని, నేరాల నివారణలో బాగా కృషి చేయాలని కోరారు. సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలి, కుటుంబాలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం నందు అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు , ఏఆర్ అదనపు ఎస్పి జనార్దన్ రెడ్డి , డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, మట్టయ్య, నరసింహ చారి, ఏవో మంజు భార్గవి, సీఐ లు వీరరాఘవులు, రాజశేఖర్, శ్రీను, రఘువీర్ రెడ్డి, రాము, రజిత రెడ్డి, రామకృష్ణారెడ్డి, చరమంద రాజు, లక్ష్మీనారాయణ, నాగభూషణం, హరిబాబు, శివకుమార్, ఆర్ఐ నారాయణరాజు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, సెక్షన్ సూపరింటెండెన్స్ శ్రీకాంత్, విజయ్, జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

- **బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**

**కోదాడ, విశాలభారతి:**

పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం విద్యార్థులతో కలిసి నడిగూడెం ఎమ్మార్వోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న రూ. 4,500 కోట్ల ఫీజు బకాయలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్కాలర్షిప్లు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, పై చదువుల కొరకు కాలేజీ యాజమాన్యాల దగ్గరికి సర్టిఫికెట్ కోసం వెళ్తే, ఫీజు రియంబర్స్మెంట్ రాలేదు డబ్బులు చెల్లించి తీసుకోవాలని అంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గుర్తించి, నోటిఫికేషన్ విడుదల చేయాలని, అలాగే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచి హాస్టల్కు పక్క భవనాలు కట్టించాలని రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఫీజు రియంబర్స్మెంట్ పథకం ప్రవేశ పెట్టినందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల కష్టాలు తెలుసుకొని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దొంతగాని నాగేశ్వరరావు, రాజుల మనితేజ, నరేష్, సురేష్, సతీష్, నవీన్ నాయుడు, రాకేష్ ముదిరాజ్, గణేష్ చారి, నాగరాజు తదితర పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
04.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## షాదికాన నూతన చైర్మన్ గా షేక్ కరీం



చౌటుప్పల్, విశాలభారతి:
పట్టణ కేంద్రంలోని షాది ఖానా చైర్మన్ మరియు ఐఎన్టీయూసీ చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి నియమితులైన ఎండి చాంద్ పాషా ను చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తుల విప్లవ్ గౌడ్ వారిని శాలుకప్పి ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీపరాజు తూర్పు మరియు తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

అడవిదేవులపల్లి, విశాలభారతి:
కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అన్నేబోయిన మల్లికార్జున్ తండ్రి అన్నేబోయిన వెంకటేశ్వర్లు శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో అకాల మరణం చెందడం జరిగింది విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమావత్ బాలు నాయక్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ అభిమానులు తదితరులు ఉన్నారు.






## బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

పటాన్ చెరు,విశాలభారతి
బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్ చెరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మెదక్ ఎంపీ కంటెస్టెడ్ బిసిఆర్ఎస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి అచ్చ నాగమణి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపకులు అధ్యక్షులు దాస సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దాస సురేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలె జయంతి ఉత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం శుభసూచకమని చెప్పారు. బీసీఆర్ఎస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి అచ్చ నాగమణి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే చేసిన కృషి మరువలేనిదన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు అందాలన్నారు. మహిళల పోటీల్లో భారీ సంఖ్యలో మహిళలు హాజరై విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరా క్రాంతి పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కే.శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారి పద్మావతి, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధికార ప్రతినిధి తాళ్ల భాగ్యలక్ష్మి, గ్రేటర్ హైదరాబాద్ మహిళా ముఖ్య కార్యదర్శి గోపికే స్వప్న, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం.రాధిక, జ్యోతి గౌడ్ మహిళా కార్యదర్శి జ్యోతి గౌడ్, పి దుర్గేష్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ పీ. దుర్గేష్, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి భారత మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

- కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి, విశాలభారతి:
సావిత్రిబాయి పూలే జీవితాన్ని నేటి సమాజంలోనీ ప్రతి ఒక్క మహిళామణులందరూ ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు.సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం నాడు తన కార్యాలయంలో వేడుకలు నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె గొప్ప సంఘ సంస్కర్త కవి అని అన్నారు.ఆమె భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా,మనుస్మృతి ఉన్న సమయంలో దళిత బహుజన మహిళలు చదువుకునే హక్కు ఉండేది కాదని అందుకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు విద్యనందించి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు.కుల నిర్మూలనతో పాటు స్త్రీలకు విద్యను అందించేందుకు వితంతువుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని నేటి మహిళా మణులు అందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తికి సాధ్యపడుతున్నదని సావిత్రిబాయి పూలే తన జీవితాంతం ప్రజల కోసమే బ్రతికారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు,మేకల మైకల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మ, బాబురావు కేబీర్, నసీరుద్దీన్, కిరణ్ నాయుడు,గిరి నాయుడు,రాజేందర్, శ్రీధర్ చారి, పిడికిటి గోపాల్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రి భాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు

సూర్యాపేట, విశాల భారతి
మహిళల అభ్యున్నతికి పాటు పడిన గొప్ప సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని మహిళల విద్య కోసం ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శుక్రవారం తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా సూర్యాపేట జిల్లా గ్రంథాలయం నందు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ముఖ్య అతిధిగా విచ్చేసి సావిత్రి బాయి పూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చదువుకోవడానికి అనుకూలమైన పరిస్థితులు లేని సమయంలో సావిత్రి భాయి పూలే తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలెతో కలిసి మహిళల విద్య కోసం పాఠశాలను స్థాపించారని అన్నారు. ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికి మొక్కవోని ధైర్యంతో, పట్టుదలతో మహిళల అభ్యున్నతికి సావిత్రి భాయి పూలే కృషి చేశారని అన్నారు. జిల్లా గ్రంథాలయం నందు మహిళలు చదువుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ శ్యామ్ సుందర్ రెడ్డి, లైబ్రేరియన్ స్రజన, గ్రంథాలయ సిబ్బంది శ్రీను, లక్ష్మమ్మ, శివాని, పాఠకులు పాల్గొన్నారు.



## సావిత్రి బాయి స్ఫూర్తి అందరికీ ఆదర్శం

- సామాజిక వేత్త గాదెపాక కుమార్ రాజా

సైదాపూర్, విశాల భారతి
మహిళా సాధికారత కోసం సావిత్రి బాయి పూలే తన జీవితాన్ని అంకితం చేశారన్న సామాజికవేత్త కుమార్ రాజా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు ఎంతో కృషి చేశారని, సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్త్రీ విద్యపై మొట్టమొదటిసారి గళమెత్తిన ఉద్యమకారిణి అని, మహిళల విద్య కోసం ఎంతోగానో శ్రమించిన దేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని పేర్కొన్నారు. తన జీవితాన్ని మహిళలకు విద్య అందించడం కోసం, మహిళా సాధికారత కోసం అంకితం చేసిన ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు అని కొనియాడారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి అందరికీ ఆదర్శం అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు ఎంతో కృషి చేశారని పవన్ గుర్తు చేశారు. కులమత భేదాలకు అతీతంగా సమాజం కోసం పరితపించిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమెకు ఘననివాళి అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకట్రాజం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సోమవారం రాజయ్య, విద్వాన్ రెడ్డి, గున్నాల కృష్ణమూర్తి, గాధపాక అశోక్, ఖమ్మం రమేష్, పొడిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## త్వరలోనే నూతనంగా ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు

ఆమనగల్లు, విశాల భారతి :
ఆమనగల్లు ప్రాథమిక సహకార సంఘం ద్వారా ఇప్పటివరకు కడ్తాల మండల కేంద్రంలో సేవలందించిన సహకార సొసైటీ త్వరలోనే.. కడ్తాల మండల కేంద్రంలో నూతనంగా ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటుకు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ డిసిసిబి ద్వారా గత రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్ర స్టేట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు కడ్తాల మండల కేంద్రంలో నూతనంగా ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేయాలని నివేదిక అందజేసినట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి డిసిసిబి, డిసిఓ అధికారుల పిలుపుమేరకు గంప వెంకటేష్ గుప్తా ఆమనగల్లు ప్రాథమిక సహకార సిబ్బంది లతో కలిసి వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావాల్సినంత త్వరగా కడ్తాలలో ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, డిసిఓ సుధాకర్, సీఈవో బి. సుబ్రహ్మణ్యం శాస్త్రి తో చర్చించడం జరిగిందని అన్నారు. నాబార్డ్ ఆదేశాల మేరకు.. నూతన ప్రాథమిక సహకార సొసైటీని నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండలంలో ఏర్పాటు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కడ్తాల్ మండల కేంద్రంలో నూతన ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటుకు సహకరిస్తున్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, డిసిఓ సుధాకర్, సీఈవో సుబ్రహ్మణ్యం శాస్త్రీలను గంప వెంకటేష్ గుప్తా తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్, తలకొండపల్లి మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవి, డైరెక్టర్లు వెంకట్ రామ్ రెడ్డి, డాక్టర్ శ్రీను, సీఈవో దేవేందర్, పిఎసిఎస్ సిబ్బంది పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు.





## జాతరకు బండల మల్లన్న ఆలయం సిద్ధం

- ఈ నెల 4,5వ తేదీల్లో జాతర ఉత్సవాలు
- జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్

పటాన్ చెరు,విశాలభారతి
పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండలగూడ, ఆల్విన్ కాలనీలో వెలసిన బండల మల్లన్న శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ సమేత మల్లికార్జున స్వామి ఆలయం జాతర మహోత్సవాలకు సిద్ధమైంది. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ దేవాలయాన్ని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి 50 లక్షల రూపాయలు వెచ్చించి జీర్ణోద్ధారణ గావించారు. ఆలయ ప్రాంగణాన్ని విస్తరించడంతో పాటు, ఆలయానికి వచ్చే భక్తుల కోసం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. గత ఏడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం జనవరి మొదటి వారంలో రెండు రోజుల పాటు జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ తెలిపారు. ఈ నెల 4, 5 తేదీలలో జరిగే జాతరకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. జాతరకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకోవాలని ఆయన కోరారు. ఆదివారం ఉదయం 10 గంటల కు శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణము, అనంతరం అగ్ని గుండాలు, బోనాలు, అన్నదానము, ఉదయం నుండి రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.



## హరీష్ రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన క్రాంతి

పటాన్ చెరు,విశాలభారతి


మాజీ మంత్రి హరీష్ రావుకు టిఆర్ఎస్ లీగల్ సెల్ సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టిఆర్ఎస్వి విద్యార్థి భాగం సర్కిల్ అధ్యక్షుడు క్రాంతి వాలేశెట్టి అధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మాజీమంత్రి హరీష్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ లీగల్ సెల్ కళ్యాణ్ రావు, వేణు గోపాల్, భాస్కర్ గౌడ్, రాము, గౌతమ్ వేణు, సదానందం, హరీష్, తదితరులు పాల్గొన్నారు.


## రాంరెడ్డి దామోదర్ రెడ్డికు నూతన సంవత్సర శుభాకాంక్షలు



సూర్యాపేట, విశాల భారతి

మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్ చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లను హైదరాబాద్ లో పిల్లలమర్రి గ్రామాని కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో శివాలయ కమిటీ చైర్మన్ కోట్ల సైదులు గౌడ్, మాజీ ఉప సర్పంచులు వెంకట్ లాల్,మామిండ్ల ఎల్లయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు జెరిపోతుల సందీప్ గౌడ్, చెరుకుపల్లి చంద్ర శేఖర్ ,చెరుకుపల్లి సంపత్ కుమార్ ఉన్నారు.





## మహిళల విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే

- ప్రజా ప్రభుత్వం సావిత్రిబాయి జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షణీయం
- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

పటాన్ చెరు,విశాలభారతి:

సావిత్రిబాయి పూలే మహిళల విద్య ప్రదాత అని కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళల చదువుకు సావిత్రిబాయి పూలే చేసిన కృషి మరువలేదని చెప్పారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన ఆ మహనీయురాలు తర్వాత కాలంలో 17 పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యను ప్రోత్సహించిందని తెలియజేశారు. ఆమె సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి అయిన జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలందరూ సావిత్రిబాయి పూలేని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని నీలం మధు పిలుపునిచ్చారు.



## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

- భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి
- జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కు వినతి

పటాన్ చెరు,విశాలభారతి

డివిజన్ పరిధిలో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసి వాటిని త్వరగా ప్రారంభించాలని భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శేరీలింగంపల్లి జోనల్ కార్యలయంలో కార్పొరేటర్ సింధు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని బొంబాయ్ కాలనీలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం, మ్యాక్ సొసైటీ, బిడిఎల్ కాలనీలో ప్రహరీ గోడకు నిధులు విడుదల చేసి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు. ఎల్ఐజి కాలనీ కమ్యూనిటీ రోడ్డులో వాటర్ డ్రెయిన్ పనులకు ప్రతిపాదనలు అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించి త్వరలో పనులను మంజూరు చేయిస్తానని జెడ్సీ హామి ఇచ్చినట్టు కార్పొరేటర్ తెలిపారు. ఎంఐజి కాలనీలో పారిశుధ్య సిబ్బందితో మైన్ రోడ్డు కాకుండా ప్రతి వీధిలో శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ శంకర్ పాల్గొన్నారు.



## ఇతిహాస్ రెస్టారెంట్,బ్యాంకెట్ హాల్స్‌ను ప్రారంభించిన బండి రమేష్

కూకట్ పల్లి విశాలభారతి:

వినియోగదారుల మనసును చూరగొన్నప్పుడే ఏ వ్యాపారమైన విజయవంతమవుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కెపిహెచ్బి కాలనీ మలేషియా టౌన్షిప్ సర్కిల్ లోని వాసవి సిగ్నేచర్ బిల్డింగ్ లో నూతనంగా అత్యాధునికంగా నిర్మించిన ఇతిహాస్ రెస్టారెంట్, బ్యాంకెట్ హాల్స్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కరుణ్ జాస్తిని బండి రమేష్ అభినందించారు.వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంధం రాజు ,కొప్పిశెట్టి దినేష్ కుమార్ ,లక్ష్మయ్య, శివ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాలి

- కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లి,విశాలభారతి:



బహుజన స్త్రీ జనోద్ధరణకు దళితబహుజన మహిళా విద్యాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసి జీవితాంతం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జీవితం నేటి ఆధునిక మహిళలకు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు.సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన మహిళలందరికీ జాతీయ మహిళా దినోత్సవ శభాకాంక్షలు తెలియజేశారు. నాటి పురుషాధిక్య సమాజాన్ని, కులధోరణులను ఎదిరించి ఉపాధ్యాయురాలిగా పీడిత తాడిత మహిళల విద్యా వికాసం కోసం ఆమెను చేసిన సేవలను ఈ దేశంలో ఉండే ప్రతి మహిళ ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలని బండి రమేష్ సూచించారు.



## నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతాం

- జిల్లాలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన
- 2 కోట్ల వ్యయంతో సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కొత్తగూడెం, విశాలభారతి:

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. మంత్రి పర్యటనలో భాగంగా అభిమానులు, కార్యకర్తలు భారీగా చేరుకొని మంత్రికి గజ మాలతో ఘన స్వాగతం పలికారు. సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్&బి నిధులతో 2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ముందు ఉంది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు.కొత్తగూడెం శ్రీ రామచంద్ర కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడారు ప్రతి సంవత్సరం జనవరి మూడో తారీఖున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం లో భాగంగా 657 కోట్ల రూపాయలు ఖర్చుతో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించామన్నారు. గత ప్రభుత్వం హాస్టల్ పిల్లలకు ఇవ్వని మౌలిక వసతులు మా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్టల్స్ లో 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. జిల్లా లో రామవరం ప్రాంతంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కోసం కృషి చేస్తామని, అందుకోసం కొత్తగూడెం రుద్రంపూర్ ప్రాంతంలోని సింగరేణి, అటవీ, ప్రవేట్ భూములను ఏర్పాటు చేసుకొని రాబోవు ఆరు నెలల్లో కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు కేటాయించాలి

- కాంట్రాక్టర్స్ కు సకాలంలో బిల్లులు చెల్లించాలి
- హయత్ నగర్ పర్యటన లో ఎంపీ ఈటెల రాజేందర్

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:



హయత్ నగర్ మరియు మనసురాబాద్ డివిజన్ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి కాలనీలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మల్కాజ్గిరి పార్లిమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. గురువారం మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి ,రంగా రెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు సామ రంగారెడ్డితో కలసి ఆయన డ్రైనేజ్ సమస్యను పరిశీలించారు అనంతరం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నివాసంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ విశ్వనగరం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని,విధి దీపాలు, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం,వరదనీటి కాలువల నిర్మాణం మరియు వివిధ అభివృద్ధి పనులు జిహెచ్ఎంసి పరిధిలో పూర్తిగా నిలిచిపోవడం జరిగిందని, సకాలంలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు చైయడానికి ఎవరు ముందుకు రావడం లేదని అన్నారు. ఓ వైపు ప్రజలు అవస్థలు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కాంట్రాక్టర్లకు సరైన సమయంలో బిల్లులు చెల్లించి నగరంలో ఎక్కడికక్కడ నిలిచిపోయిన అభివృద్ధి పనులను పునః ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా సమయానుసారంగా జరగవలసిన GHMC కౌన్సిల్ సమావేశాలు మేయర్, డిప్యూటీ మేయర్ పార్టీలు మరదంతో కౌన్సిల్ సమావేశంలు నిర్వహించంలేదని, జిహెచ్ఎంసి పరిధిలో వివిధ పార్టీలకు చెందిన కార్పొరేటర్ ఉన్నప్పటికీ వారికి సరైన సమయంలో నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి పనులు జరగాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కావున సమాయనుసారంగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి అభివృద్ధి పనుల కొరకు కార్పొరేటర్లకు సరిపడా నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు. ఎల్. బి. నగర్ నుండి మల్కాపూర్ వరకు జరుగుతున్న రోడ్ విస్తరణ పనులో భాగంగా హయత్ నగర్ మరియు పన్నామా వద్ద ప్లాన్ ప్రకారం ఉంటువంటి అండర్ పాస్ లకు బదులుగా స్థానిక కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి మరియు కొప్పుల నరసింహారెడ్డి విజ్ఞప్తి మేరకు పిల్లర్ల తో కూడిన ఫ్లైఓవర్ ఓవర్ నిర్మాణానికి కూడా పార్లమెంట్లో ప్రతిపాదించడం జరిగిందని, ఆ పనులు కూడా మరికొద్ది రోజుల్లోనే ప్రారంభమవుతాయని మరియు కేంద్ర,రాష్ట్ర ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి దీర్ఘకాలిక సమస్యగా ఉన్న పాత పోచంపల్లి రోడ్డును కూడా పునః ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జరమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి ,మల్కాజ్గిరి పార్లిమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , ఎల్. బి. నగర్ కన్వీనర్ రవీందర్ గౌడ్ , బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
04.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

- కొండా విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** సావిత్రి భాయ్ పూలే జయంతిని పురస్కరించుకుని చందానగర్ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు హోప్ ఫౌండేషన్ అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్.ఈ మేరకు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల్లోని నలుగురు ఉపాధ్యాయ రాళ్లకు సన్మానించారు.ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రి భాయ్ చరిత్రలో నిలిచారని గుర్తు చేశారు. సావిత్రి భాయ్ జయంతి రోజున మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడంతో పాటు మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానించికోవడం ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సుభాష్, మహిళా ఉపాద్యారాలు ఎంపీ విజయలక్ష్మి, ప్రీతి, కృష్ణ వేణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# బడుగు వర్గాలకు విద్యను అందించడమే సావిత్రిభాయి పూలేకు నిజమైన నివాళి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సావిత్రిభాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని ఘణంగా నిర్వహించారు. మంజుల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లైబ్రరీ ఇంచార్జ్ అనిల్ హాజరై మాట్లాడారు. సావిత్రిభాయి పూలే మొట్టమొదట 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సయగాన్ గ్రామంలో జన్మించారన్నారు. భారతదేశంలో తొలి మహిళా గురువు,విద్యా సంస్థ స్థాపకురాలు,మహిళలకు దళితులకు సంబంధించిన హక్కుల కోసం పోరాడిన మహిళగా ఆమె ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ఆదివారం పాఠశాల స్థాపన సావిత్రి భాయ్ పూలే,ఆమె భర్త మహాత్మ జ్యోతిభాపూలే కలిసి, మహిళల కోసం 1848 లో పాఠశాల స్థాపించారన్నారు.ఈ పాఠశాల ద్వారా వారు ఆ సమయంలో మహిళలకు విద్యను అందించి మహిళా సాధికారత కోసం పాటు పడ్డారని అన్నారు. సావిత్రిభాయ్ పూలే, మహిళలు సమాజంలో సమాన హక్కుల పట్ల చైతన్యం రేకెత్తించారు. సావిత్రిభాయ్ పూలే, జ్యోతిరావుపూలే సమాజంలోని బడుగుబలహీన వర్గాల కోసం పోరాడారన్నారు.మహిళలకు అక్షరాన్ని దూరం చేసిన ఆధిపత్య సమాజానికి హెచ్చరిక జారీ చేసి అక్షరాలను సమాజ సంపదగా మార్చి విద్యను ప్రగతి సూచికగా చేసిన బుద్ధి చైతన్య సూర్యుడు సావిత్రి భాయి పూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సుజాత, ఎస్వీకె బాధ్యులు రవిందర్ లైబ్రరీ రీడర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# డీసీఎం దొంగ అరెస్టు

- 46 లక్షల సొమ్మును రికవరీ
- సిబ్బందిని అభినందించిన మల్కాజ్ గిరి ఏసీపీ చక్రపాణి

**నాచారం,విశాలభారతి:** డీసీఎం దొంగలించిన వ్యక్తిని అదుపులోకి తీసుకోని అతని నుంచి సుమారు 46 లక్షల సొమ్మును రికవరీ చేసినట్లు నాచారం పోలీసులు తెలిపారు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం నేనవాత్ క్రిష్ణ నాయక్ తండ్రి లక్ష్మన్ నాయక్ నాచారం పోలీస్ స్టేషన్ పిర్యాదు చేశారు. గగన్ పహాడ్ నుంచి చెర్లపల్లి మారుస్తున్న క్రమంలో వారి కంపెనీకి చెందిన మెటీరియల్ మొత్తం 03 డీసీఎం లలో నింపి మారుస్తున్న క్రమంలో కంపెనీకి చెందిన మెటీరియల్ తో ఉన్న ఒక డీసీఎం no: AP23Y4783 గల బండిని అట్టి డ్రైవర్ నాచారం ఇండస్ట్రియల్ ఏరియా రోడ్ నెం. 07 లో రాత్రి సమయంలో పార్క్ చేసి ఉంచగా, తిరిగి ఉదయం చూడగా లేకపోవడంతో ఎవరో గుర్తు తెలియని దొంగలు డీసీఎం మరియు దానిలోని కంపెనీకి చెందిన మెటీరియల్ మొత్తం దొంగిలించినారని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు పరిచి, దర్యాప్తు చేయగా, నాచారం ఇన్స్పెక్టర్ రుద్వీర్ కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, ఎస్.ఐ. వెంకటయ్య మరియు నాచారం క్రైమ్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి నిందితుడి పట్టుకున్నారు. వివరాలు షైక్ నిరంజన్ తండ్రి లతీఫ్, వయస్సు: 37 సం.లు, వృత్తి: లారీ డ్రైవర్, నివాసం: అంబేద్కర్ నగర్, నాచారం సొంతం పెరివాదుల గ్రామం పెద్దవూర మండలం నల్గొండ జిల్లా పట్టుబడి చేసి, నిందితుడి నుంచి డీసీఎం మరియు దానిలోని కంపెనీకి చెందిన మెటీరియల్ మొత్తం స్వాధీనం చేసుకున్నారు, దొంగిలించిన వాటి విలువ సుమారు 46 లక్షలు ఉన్నట్లు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్ట్ నందు హాజరు పరుచనైనది. ఈ విషయంలో మల్కాజ్ గిరి ఏసీపీ చక్రపాణి నాచారం సిబ్బందిని అభినందించారు.



## 'మల్‌రెడ్డి రంగారెడ్డికి డీసీసీబీ డైరీ అందజేత'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని తన నివాసంలో టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగాజిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డీసీసీబీ బ్యాంకు నూతన సంవత్సర డైరీని మల్‌రెడ్డి రంగారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో రైతులందరికీ శుభం కలగాలని, బ్యాంకు లాభాల బాటలో నడవాలని ఆకాంక్షించారు.




# మత్స్యకారుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా

- మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది
- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- నీలం మధును కలిసిన పలు జిల్లాల మత్స్యకార సంఘం చైర్మన్ లు.
- కొల్లాపూర్ లో పండగ సాయన్న విగ్రహావిష్కరణకు ఆహ్వానం

**పటాన్ చెరు,విశాలభారతి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం పలు జిల్లాలకు చెందిన మత్స్యకార సహకార సంఘం చైర్మన్లు, సభ్యులు, నాయకులు నీలం మధును చిట్కుల్ లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన నీలం మధు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని చెప్పారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని, త్వరలో సమస్యల పరిష్కారానికి తగు నిర్ణయం తీసుకుంటారని ఆశాభవం వ్యక్తం చేశారు.

**పండగ సాయన్న విగ్రహావిష్కరణకు రండి..**

ఈ నెల 10న వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పానగల్ మండలం రాయిని పల్లి గ్రామంలో పండగ సాయన్న విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని వాకిటి ఆంజనేయులు ఆధ్వర్యంలోని పండుగసాయన్న విగ్రహ కమిటీ సభ్యులు నీలం మధును ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా మత్స్య సహకార సంఘం జిల్లా చైర్మన్లు నీల రాజు, పెద్దపల్లి జిల్లా చైర్మన్ కోలిపాక నరసయ్య, ములుగు జిల్లా చైర్మన్ సాధు రఘు, భువనగిరి జిల్లా చైర్మన్ పాశం సంజయ్ బాబు, కరీంనగర్ జిల్లా చైర్మన్ బుస్స మల్లేశం, జోగులాంబ జిల్లా చైర్మన్ టి గోపాల్, జోగులాంబ జిల్లా వైస్ చైర్మన్ మద్దులేటి పాల్గొన్నారు.



## 'మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవానికి ఆహ్వానం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని, హయత్‌నగర్ మాజీ ఎంపీపీ యాదిరెడ్డిని వారి నివాసంలో మునగనూరు కాంగ్రెస్ నేతలు కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈనెల 5, 6 తేదీల్లో మునగనూరులో జరగబోయే శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి కల్యాణమహోత్సవం, అగ్నిగుండాల కార్యక్రమానికి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోమలపల్లి అంజయ్య, నక్క రాజు గౌడ్, గుత్తా వెంకట్ రెడ్డి, వేముల అమరేందర్ రెడ్డి, నక్క బాలరాజు గౌడ్, నక్క శ్రీనివాస్ గౌడ్, నక్క వీరేశం గౌడ్, డి.లక్ష్మణ్, వాసు, వై.రాజేష్ గౌడ్, టింకురెడ్డి, కిషన్, తిరుపతయ్య, కొంతం నరేందర్ రెడ్డి, గోపాల్, వివిధ కాలనీల అధ్యక్షులు దొంతుల శ్రీకాంత్ రెడ్డి, పాండు రంగయ్య, క్రాంతి కుమార్ గౌడ్, రామిరెడ్డి, వాసు, సుధాకర్ రెడ్డి, శంకర్ నాయక్, రవి నాయక్, స్వామి నాయక్, రవితేజ, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వెటర్ల పంపిణీ

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** పెద్ద అంబర్ పేట మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామాలు తారమాతిపేట్, గౌరెల్లి, బాచారం కుత్బుల్లాపూర్ గ్రామాల్లో పని చేస్తున్నటువంటి పారిశుద్ధ కార్మికులకు గ్రేటర్ నల్గొండ లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 130 మంది పారిశుద్ధ కార్మికులకు స్వెటర్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నామని రాత్రి వేళలో పనిచేస్తున్నటువంటి పారిశుద్ధ కార్మికులకు చలి తీవ్రత నుండి ఎలాంటి ఇబ్బంది కలవకూడదని ఉద్దేశంతో చలిని తీవ్రత నుండి ఉపశమనం కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని తెలిపారు.హై కోర్ట్ అడ్వకేట్



రాపోల్ భాస్కర్ మరియు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ బుర్ర అనురాధ సురేషల చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, మన్యం నరసింహారెడ్డి, మరియు లయన్స్ క్లబ్ మెంబర్స్ తారామతిపేట తాజా మాజీ సర్పంచ్ మూల మహేష్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు



# కార్యకర్తలే పార్టీకి వెన్నుముక

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:** కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శుక్రవారం ఆయన నివాసంలో బూత్ స్థాయి కార్యకర్తలతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అని వారి బలంతోనే గత జి హెచ్ యంసి ,మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ఘన విజయం సాధించడం జరిగిందని పేర్కొన్నారు. పార్టీలో బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు పదాధికారుల నియామకాలు జరుగుతున్న సందర్భంగా బూత్ కమిటీలు మరియు డివిజన్ అధ్యక్షుని ఎన్నిక కోసం ఈ యొక్క సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్టంలో ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతు ప్రజలోకి వెళ్తూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ బండారి భాస్కర్, డివిజన్ ఇంచార్జి (జిల్లా కార్యదర్శి) అది నారాయణ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప , అధ్యక్షురాలు పార్వతి,ప్రధాన కార్యదర్శిలు సంఘీ అశోక్, గోవింద చారి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే విగ్రహానికి ఘన నివాళులు

**ఎల్బీనగర్ ,విశాలభారతి:** భారత దేశ ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు విద్య జ్యోతి సావిత్రి భాయి పూలే 194 వ జయంతి సందర్భంగా మన్సూరాబాద్ సహారా వద్ద పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని సావిత్రి భాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంలో పూలే యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు మేడిగ శ్రీధర్, స్వామి, రాజు, శ్రీనివాస చారి, బొంగు వెంకటేష్ గౌడ్, గోర శ్యాం, శేఖర్ తదితరులున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

# సినిమా

శనివారం, 04.01.2025 హైదరాబాద్



## cinema updates

## ఎన్టీఆర్‌తో ఎన్టీఆర్ వార్?



ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో 'వార్ 2' చేస్తున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్‌తో కలిసి ఆయన నటిస్తున్న ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ఇదిలావుంటే.. ఈ సినిమాపై బీటౌన్‌లో ఆసక్తికరమైన ఓ వార్త చక్కర్లు కొడుతున్నది. వివరాల్లోకెళ్తే.. ఈ సినిమాలో తారక్ ద్విపాత్రాభినయం చేస్తున్నారట. ఎన్టీఆర్ రెండు పాత్రలూ ఒకదానితో ఒకటి పోరాడతాయని తెలుస్తున్నది. ఈ కథలో ఇదే హైలైట్ అని సమాచారం. కథ రీత్యా ఇందులో హృతిక్ కంటే ఎన్టీఆర్‌కే ఎక్కువ ప్రాధానత్య ఉంటుందని బాలీవుడ్ కోడై కూస్తున్నది. అయితే.. బాలీవుడ్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాలో తమ హీరోని తక్కువ చేసుకోవడం జరిగే పనికాదని, అలాగని తెలుగు రాష్ట్రాల్లో తారక్ వల్ల వచ్చే భారీ బిజినెస్‌ని కూడా తక్కువ అంచనా వేయకూడదని బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇందులో నిజానిజాలు తెలియాలంటే ఈ ఏడాది ఆగస్ట్ 14 దాకా ఆగాల్సిందే.

## రూ.1799 కోట్ల క్లబ్‌లో 'పుష్ప-2'..

అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్'. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో ఉన్న అన్ని రికార్డులను బద్దలు కొట్టిన ఈ చిత్రం తాజాగా మరో ఘనతను అందుకుంది. ప్రభాస్ నటించిన బాహుబలి తర్వాత రూ.1800 కోట్లు సాధించిన చిత్రంగా రికార్డు అందుకోబోతుంది.ఈ చిత్రం నాలుగు వారాల్లో రూ.1799 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ఎక్స్ వేదికగా రాసుకొచ్చింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఇప్పటివరకు అత్యధిక కలెక్షన్ల్ సాధించిన చిత్రాలలో 'బాహుబలి 2' చిత్రం రూ.1808 కోట్లతో రెండో స్థానంలో ఉండగా.. దీనికంటే ముందు రూ.2300 కోట్లతో ఆమీర్ ఖాన్ దంగల్ ఉంది. బాహుబలి 2ని బీట్ చేయడానికి మరో అడుగు దూరంలో ఉంది పుష్ప 2. అయితే ఈ రికార్డును కొడుతుందా లేదా అనేది చూడాలి.




## సంక్రాంతి కలిసొచ్చింది!



'పోలీస్ క్యారెక్టర్‌లో నటించాలన్నది నా డ్రీమ్. ఎప్పటి నుంచో అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి పాత్ర లభించడం ఆనందంగా ఉంది' అని చెప్పింది మీనాక్షి చౌదరి. అనతికాలంలోనే తెలుగు అగ్ర కథానాయికల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ నటించిన తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఈ సందర్భంగా శుక్రవారం మీనాక్షి చౌదరి పాత్రికేయులతో మాట్లాడింది. తాను ఇప్పటివరకు కామెడీ జోనర్ సినిమా చేయలేదని, తొలిసారి ఈ తరహా పాత్రలో నటించడం కొత్త అనుభూతినిచ్చిందని తెలిపింది. ఇందులో తాను యాక్షన్ సీక్వెన్స్ కూడా చేశానని, ఆ ఎపిసోడ్స్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారని చెప్పింది.'పోలీస్ పాత్ర కోసం ఎలాంటి రిఫరెన్స్ తీసుకోలేదు. మా నాన్న ఆర్మీ ఆఫీసర్ కాబట్టి వారి బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్ మీద అవగాహన ఉంది. నేను కూడా లేడీ పోలీసుల తాలూకు కొన్ని విషయాలను సేకరించాను' అని చెప్పింది. వెంకటేష్ వంటి సీనియర్ నటుడితో కలిసి నటించడం ఆనందంగా ఉందని, ఆయన ఎప్పుడూ ప్రశాంతగా కనిపిస్తారని, కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుందని మీనాక్షి చౌదరి పేర్కొంది. గత ఏడాది సంక్రాంతికి 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల్ని పలకరించానని, ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం'లో భాగమయ్యానని, ఈ పండగ తనకు కలిసొచ్చిందని ఆనందం వ్యక్తం చేసింది. ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో ఓ సినిమా చేస్తున్నానని, మరో రెండు చిత్రాలను త్వరలో ప్రకటిస్తానని మీనాక్షి చౌదరి తెలిపింది.

## బెల్లంకొండ రైడ్..



టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ యంగ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి BSS12. మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. మహేశ్ చందు తెరకెక్కిస్తున్నారు. కాగా నేడు బెల్లంకొండ బర్త్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త పోస్టర్ ఒకటి షేర్ చేశారు.కొండపైన అటవీ ప్రాంతంలో గాలులు, మంటల మధ్య రైడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న లుక్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. త్వరలోనే బిగ్ స్క్రీన్‌పై హై ఆక్టేన్ ఎక్స్‌పీరియన్స్‌ను ఫీల్ అయ్యేందుకు రెడీగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఈ మూవీలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే సంయుక్తా మీనన్ పోషిస్తున్న పాత్రకు సంబంధించిన స్టైలిష్, ట్రెండీ లుక్ విడుదల చేశారు. సంయుక్తా మీనన్ ఇందులో సమీర పాత్రలో నటిస్తోంది.ఈ మూవీకి లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నాడు. దాశరథి శివేంద్ర సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు.

## కిరణ్ అబ్బవరం 'దిల్ రుబా' టీజర్



'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న యువ నటుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా' . ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇటీవల షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి టీజర్ ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. కిరణ్ అబ్బవరం న్యూ ఏజ్ లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తుంది. నాని కృష్ణార్జున యుద్ధం సినిమా ఫేం రుక్సార్ ధిల్లాన్ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. మరోవైపు ఈ సినిమాను ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది.గతేడాది క సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న కిరణ్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే దిల్‌రుబాను విడుదలకు సిద్ధం చేసిన ఈ కుర్ర హీరో ఆ తర్వాత 'క' సీక్వెల్ తెరకెక్కించే పనిలో ఉన్నాడు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.